క్లుప్తంగా

అందుబాటులో యూరియా

లోకేశ్వరం: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో యూరియా అందుబాటులో ఉందని పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. బ్యాగు ధర రూ.270 ఉందని.. ఆసక్తి కలిగిన రైతులు పీఏసీఎస్ కార్యాలయానికి పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్, బ్యాంకు జిరాక్స్‌లతో రావాలని వారు సూచించారు.

బీజేవైఎం మండలాధ్యక్షుడిగా మంద గణేశ్



లోకేశ్వరం: మండలంలోని ధర్మోర గ్రామానికి చెందిన మంద గణేశ్‌ను భారతీయ జనతా యువ మోర్చా లోకేశ్వరం మండల అధ్యక్షుడిగా నియమించినట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వొడిసెల అర్జున్ తెలిపారు. నిర్మల్‌లోని బీజేపీ కార్యాలయంలో గణేశ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేశ్‌ను బీజేపీ నాయకులు సన్మానించారు.

భవిత కేంద్రంలో చేర్పించాలి

కుంటాల: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను భవిత కేంద్రంలో చేర్పించాలని ఐఈ ఆర్పీ రాజ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెంచికల్‌పాడ్, విఠాపూర్, అందాకూర్, లింబా(కె) గ్రామాల్లో బడిలో, బడి బయట ఉన్న పిల్లల్లు సర్వే నిర్వహించారు. భవిత కేంద్రంలో 18 ఏళ్ల పిల్లలకు విద్యాబుద్ధులతోపాటు మాట్లాడడం, చదవించడం నేర్పిస్తామని రాజ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు ఎల్లన్న, సాయినాథ్, గిరినాథ్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిక

దస్తురాబాద్: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ కృషి చేస్తోందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సీఐటీయూ సమావేశంలో కడెం మండలంలోని అంబారిపేట సెక్టార్‌కు చెందిన వంద మంది అంగన్‌వాడీ టీచర్లు సీఐటీయూలో చేరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మ, గీత, భాగ్య, వందన, సంధ్య, ప్రమీల తదితరులున్నారు.

విద్యార్థినికి సత్కారం

నిర్మల్‌టౌన్: ఈనెల 24న భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో నిర్మల్‌లోని బచ్‌పన్ పాఠశాల విద్యార్థిని చిన్నార సుదీక్ష పాల్గొని గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో యాజమాన్యం విద్యార్థిని ఘనంగా సత్కరించింది. ప్రిన్సిపాల్ అయ్యన్నగారి రచన, కరస్పాండెంట్ శ్రీధర్ ఉన్నారు.

కేంద్ర పథకాలు తెలుసుకోవాలి

భైంసారూరల్: కేంద్ర ప్రభుత్వం పేదలకు అందించే పథకాలను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కామోల్, ఖథ్‌గాం గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఈడీ ప్రొజెక్టర్లపై కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఖథ్‌గాం సర్పంచు రాజు, ఎంపీటీసీ నర్సారెడ్డి, నాయకులు అమేందర్, భూమేశ్, టీఐటీ మేనేజర్ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనతకు చెక్



మాట్లాడుతున్న డీడబ్ల్యూవో రమేశ్

లోకేశ్వరం: రక్తహీనత నివారణకు గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని డీడబ్ల్యూవో రమేశ్ సూచించారు. మండలంలోని పుస్పూర్ గ్రామంలో రైతువేదికలో ఏసీసీ సీపీ ముక్త్ నిర్మల్, నిర్మల్ మహిళా సాధికారత కేంద్రం, బేటీ బచావో–బేటీ పడావో ఆధ్వర్యంలో కిశోర బాలికలు, గర్భిణులకు ఏనిమియాపై శుక్రవారం అవగాహన కల్పించారు. బాలబాలికలను సమానంగా పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. సర్పంచ్ నర్సన్న, వైద్యాధికారులు శైలజ, పూజ, ముధోల్ సీడీపీవో శ్రీమతి, జిల్లా మిషన్ శక్తి కోఆర్డినేటర్ సవిత, జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు శైలజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాశాలలో వైద్యపరీక్షలు

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని సహకార జూనియర్ కళాశాలలో ఆర్‌బీఎస్‌కే (రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం) ఆధ్వర్యంలో 18ఏళ్లలోపున్న విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. డాక్టర్ నవీన్‌కుమార్ 80 మంది విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. గుండె సంబంధ, గ్రహణ, వంకర కాళ్లు, రక్తహీనత తదితర సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా చికిత్స, ఆపరేషన్ చేస్తామని పేర్కొన్నారు. ఫార్మసిస్ట్ శేఖర్, ఏఎన్ఎం సరిత, అధ్యాపకులు రాజేశ్వర్, శ్రీనివాస్, ఎన్.భోజన్న తదితరులు పాల్గొన్నారు.

పోటెత్తిన దరఖాస్తులు

- గ్రామాల్లోని ప్రజాపాలన వేదికలకు తరలివచ్చిన జనం
- ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



సోన్: న్యూవెల్మల్‌లో స్వీకరిస్తున్న అధికారులు



సారంగాపూర్: చించోలి(బి)లో దరఖాస్తు స్వీకరిస్తున్న జెడ్పీటీసీ రాజేశ్వర్, ఎంపీడీఓ సరోజ

లోకేశ్వరం: మండలంలోని అర్లి–గొడిసెరా, పోటపల్లి, గడ్‌చంద గ్రామాల్లో ఎంపీడీవో సోలమాన్‌రాజ్ సిబ్బందితో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. అర్లి–గొడిసెరాలో 312, పోటపల్లిలో 172, గడ్‌చందలో 566 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. మండల ప్రత్యేకాధికారి రమేశ్, ఇన్‌చార్జి ఎంపీపీ మామిడి నారాయణరెడ్డి, తహసీల్దార్ మోతీరాం, ఎస్సై సాయికుమార్ ఉన్నారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్, మాదాపూర్, సంగంపేట గ్రామాల్లో జెడ్పీ ఇన్‌చార్జి సీఈఓ సంకల్ప్, ఎంపీడీవో మోహన్‌రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ శివరాజ్, ఏఈఓ శ్రీనివాస్, ఏవో వినోద్, అంబాజీ, జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి, సర్పంచులు గంగామణి, రాజన్నర్సింహారెడ్డి, విలాస్ ఉప సర్పంచ్ స్వామి, ఎంపీటీసీ నాగయ్య తదితరులున్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని లక్ష్మణచాందలో 638 దరఖాస్తులు, చింతల్‌చాందలో 170, వడ్యాల్‌తండాలో 110, న్యూకంజర్‌లో 85 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో దరఖాస్తుల స్వీకరణను డీపీవో శ్రీలత పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఎంపీపీ పద్మ, జెడ్పీటీసీ రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీలత, ఎంపీవో నసీరుద్దీన్, ఏవో ప్రవీణ్‌కుమార్, ఏఈఓ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: ప్రజాపాలనలో భాగంగా పట్టణంలోని 3, 5, 18 వార్డులకు సంబంధించి సాదతుల్లా ఫంక్షన్‌హాల్‌లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మూడు వార్డులకు కలిపి ఒకేచోట దరఖాస్తులు స్వీకరించడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు దరఖాస్తులు నింపడంలో ప్రజలకు సహకరించారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ అతికొద్దీన్, తరోడా, ముధ్గల్ గ్రామాల్లో ఎంపీడీవో సురేశ్‌బాబు ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. ముధోల్‌లో 15 కౌంటర్లను అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ సంజు, ఈవో పోతన్న, ఆర్ఐ నారాయణ, ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని చించోలి(బి), గోపాల్‌పేట్, తాంద్ర(జి), బీరవెల్లి గ్రామాల్లో 2416 దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమాన్ని ఎంపీడీఓ సరోజ, తహసీల్దార్ శ్రీదేవి, జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ రాధ పరిశీలించారు.

తానూరు: మండలంలోని బెల్‌తరోడాలో ఎంపీడీవో శ్రీనివాస్ సిబ్బందితో కలిసి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాయినాథ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని అంబకంటి, అందాకూర్, పెంచికల్‌పాడ్, మెదన్‌పూర్ గ్రామాల్లో ఎంపీపీ అప్పు గజ్జారాం యాదవ్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రత్యేకాధికారి మసారాహ్రావ్, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, ఎంపీవో రహీం తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): ఆరు గ్యారంటీల కోసం శుక్రవారం మండలంలోని నర్సాపూర్(జి), టెంబుర్ని, గొల్లమాడ, తిమ్మాపూర్(జి) గ్రామాల్లో ఎంపీడీవో అల్లాడి వనజ, తహసీల్దార్ శ్రీనివాస్ దరఖాస్తులు స్వీకరించారు. జెడ్పీటీసీ చిన్నరాజయ్య, ఎంపీటీసీ మల్లేశ్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు రాంరెడ్డి, దత్తాద్రి, మహేశ్, విఠ్ఠలాలు, విద్యుత్ ఏఈ శివప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజనీదేవి, ఏపీఎం సునంద తదితరులు పాల్గొన్నారు.



తానూరు: దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీడీవో



ముధోల్‌లో స్వీకరిస్తున్న తహసీల్దార్ అతికొద్దీన్



భైంసారూరల్: దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారి

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్, వాలోలి, పాంగ్రి, చుచుంద్ గ్రామాల్లో అధికారులతో కలిసి డీఎల్‌పీఓ శివకృష్ణ దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, భైంసారూరల్ సీఐ నైలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజలకు అసౌకర్యం కల్గించొద్దు



కడెం: మాట్లాడుతున్న ఆర్డీవో రత్నకల్యాణి

కడెం: దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కల్గించొద్దని నిర్మల్ ఆర్డీవో రత్నకల్యాణి అన్నారు. శుక్రవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. మాసాయిపేటలో డీఆర్డీఏ, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ఉపేందర్, విద్యుత్ శాఖ ఏఈ సుమన్‌కుమార్, సర్పంచ్‌లు రాము గౌడ్, బాలవ్వ తదితరులున్నారు.

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం 3,515 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని మూడో వార్డులో 506, నాలుగో వార్డులో 512 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బాదనకుర్తిలో 902, పాత ఎల్లాపూర్‌లో 420, బీర్నందిలో 450, గోసంపల్లెలో 725 గ్రామాల్లో మొత్తం 2497 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ పరిమళ్ బౌమిక్, ఎంపీడీవో మల్లేశ్ తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సువర్ణ, పాల్గొన్న శ్రీనివాస్, టీకు గంగారాం, స్వప్న, నవీన్, ధర్మరాజు, రాజు, సంతోష్, లక్ష్మీరాజం, గంగారాజం, సాజిద్, రమేశ్, రాజన్న, తదితరులున్నారు.

దస్తురాబాద్: మండలంలోని రేవోజీపేట్, దస్తురాబాద్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీవో రత్నకల్యాణి పరిశీలించారు. ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ జాకీర్, సర్పంచులు రాజమణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పెంబి: మండలంలోని కిష్టునాయక్‌తండ, ఇటిక్యాల్, పోచంపల్లి, ఆరెంజ గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారి అంబాజీ, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీవో రత్నాకర్‌రావు తదితరులున్నారు.

మాజీ మంత్రికి పరామర్శ

ఖానాపూర్: మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌ను శుక్రవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ పరామర్శించారు. ఇటీవల మంత్రి సోదరుడు కిషన్‌నాయక్ మృతి చెందారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పెద్దతండాలోని వారి నివాసంలో బాధిత కుటుంబీకులను పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

పాఠశాలల్లో 'తొలిమెట్టు' పరిశీలన



మస్కాపూర్‌లో పరిశీలిస్తున్న బృందం

ఖానాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని శుక్రవారం ఎఫ్ఎల్ఎన్ సీపీడీ బృందం సభ్యులు పరిశీలించారు. మండలంలోని సుర్జాపూర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలతోపాటు సుర్జాపూర్ పంచాయతీ పరిధిలోని కొత్తవాడ, మస్కాపూర్ ప్రాథమిక పాఠశాలలను వేర్వేరుగా సందర్శించి విద్యార్థుల ప్రగతి, అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీపీడీ బృందం సభ్యులు సతీశ్‌కుమార్, మండల నోడల్ అధికారి ప్రేంసాగర్, సీఆర్పీలు సంతోష్, నాగరాజు, ఉపాధ్యాయులు శంకర్, నర్సయ్య, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

'రేషన్‌కార్డులిచ్చి దరఖాస్తులు స్వీకరించాలి'

నిర్మల్‌చైన్‌గేట్: అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా కొత్త రేషన్‌కార్డులు జారీ చేసి.. ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరించాలని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి బన్సీలాల్ రాథోడ్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో ఆయన మాట్లాడారు. రేషన్‌కార్డులు ఇవ్వకుండా దరఖాస్తు స్వీకరించడం పేదలను మోసం చేయడమేనన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మారరాజన్న, జగన్ మోహన్, లక్ష్మియాదవ్ పాల్గొన్నారు.

గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలి

- బాసర సర్వసభ్య సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావుపటేల్

భైంసా: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సాగుతూ గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుతిత విశ్వనాథ్ పటేల్ అధ్యక్షతన బాసర మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు చేపట్టిన పనులు, ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, భైంసా ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌బాబు, జెడ్పీటీసీ వసంతరమేశ్, వైస్ ఎంపీపీ నర్సింగ్‌రావు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే

ఆరు గ్యారంటీలకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ సూచించారు. శుక్రవారం బాసర మండలం కిర్గుల్(బి)లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి హాజరయ్యారు. సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ సునీతవిశ్వనాథ్‌పటేల్, జెడ్పీటీసీ వసంతరమేశ్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

భైంసా ఎంపీపీ రాజీనామా



ఇన్‌చార్జి సీఈఓకు రాజీనామా అందిస్తున్న కల్పన

భైంసా: భైంసా ఎంపీపీగా పని చేస్తున్న జాదవ్ కల్పన శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు. నిర్మల్‌లో ఇన్‌చార్జి జెడ్పీ సీఈఓ శంకర్‌కు తన రాజీనామాను సమర్పించారు. మండలంలోని వానల్‌పాడ్ ఎంపీటీసీ స్థానం నుంచి గెలుపొందిన కల్పన భైంసా ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తించారు. రెండు రోజులుగా భైంసా మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాల్లోని సభ్యులు కొత్త ఎంపీపీ నియామకం కోసం చర్చలు జరుపుతున్నారు. గురువారం వైస్ఎంపీపీ గంగాధర్.. శుక్రవారం ఎంపీపీ రాజీనామా చేశారు. దీంతో భైంసా మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎంపిక అనివార్యమైంది. ఇద్దరి రాజీనామాలతో అధికారులు కొత్త ఎంపీపీ నియామకంపై కసరత్తు ప్రారంభించారు.

రజాక్ వైపే అందరి చూపు..?

మిర్జాపూర్ స్థానం నుంచి ఎంపీటీసీగా గెలుపొందిన రజాక్ కొత్త ఎంపీపీగా ఎన్నికవుతారని అంతా భావిస్తున్నారు. రజాక్ ఎన్నిక దాదాపు ఖరారు అయినట్లేనని ఎంపీటీసీ సభ్యులు పేర్కొంటున్నారు. గతంలో రెండుసార్లు భైంసా ఎంపీపీ పదవి కోసం రజాక్ తీవ్రంగా ప్రయత్నించారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ముధోల్ ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి గెలుపొందడంతో పవార్ రామారావుపటేల్ సూచనల మేరకే ఈ ఎన్నిక జరగనున్నట్లు సమాచారం. ఎంపీపీగా అబ్దుల్ రజాక్, వైస్ ఎంపీపీగా కామోల్ స్థానం నుంచి గెలుపొందిన నర్సారెడ్డి ఎన్నిక లాంఛనమేనని తెలుస్తుంది. ఐదిలో మరెవరూ పోటీపడకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవం అవుతుందని అంతా భావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం భైంసా మండల రాజకీయం మారిపోయింది. దీంతో చాలా మంది బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

'స్వలాభం కోసమే అవిశ్వాసం'



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

ఖానాపూర్: నూతన మున్సిపాలిటీ అయిన ఖానాపూర్‌లో కౌన్సిలర్లు స్వలాభం కోసమే చైర్మన్‌పై అవిశ్వాసం పెడుతున్నారని ఖానాపూర్, తిమ్మాపూర్ వీడీసీ సభ్యులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంతికాగర్ కాలనీలో ఉన్న హనుమాన్ ఆలయంలో వీడీసీలు సమావేశమై తీర్మానం చేశారు. అవిశ్వాసంతో పట్టణ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అవిశ్వాసం పెట్టడాన్ని వీడీసీల తరఫున వ్యతిరేకిస్తున్నామని సభ్యులు పేర్కొన్నారు. అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుతోపాటు జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వీడీసీల అధ్యక్షులు బీసీ రాజన్న, సతీశ్ రావు, సభ్యులు కల్వకుంట్ల నారాయణ, కరిపె శ్రీనివాస్, వెంకటప్పయ్య, నేత శ్యాం, ద్యావతి రాజేశ్వర్, మైలార్పు గంగాధర్, మదిరె సత్యనారాయణ, వెంకటప్పయ్య, పరంకుశం శ్రీనివాస్, నాగరాజు, నర్సయ్య, శ్రీనివాస్, గంగనర్సయ్య తదితరులు ఉన్నారు.

అయోధ్య అక్షింతల ఊరేగింపు



ఖానాపూర్‌లో అక్షింతల శోభాయాత్రలో మంగళహారతులతో మహిళలు



కుంటాల: ఓలాలో ఊరేగింపులో చిన్నారులు

ఖానాపూర్: పట్టణంలోని గాంధీనగర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అయోధ్య అక్షింతలను ప్రత్యేక పల్లకిలో ఉంచి ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీరామనగర్ కాలనీలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో అక్షింతలతో కూడిన కలశాలను భద్రపరిచారు. హిందూ ఉత్సవ సమితి, ఆర్ఎస్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, సురేశ్, ప్రభాకర్, శ్యామోహన్‌రావు, సాంకేత్, రాజశేఖర్, మహేందర్, సంతోష్, ప్రణయ్, గంగాధర్, రామ, మనోజ్ తదితరులు ఉన్నారు.

కుంటాల మండలంలో..

కుంటాల: మండలంలోని ఓలా, సూర్యాపూర్ గ్రామాలకు శుక్రవారం అయోధ్య అక్షింతలు చేరుకున్నాయి. మహిళలు మంగళహారతులు, చిన్నారుల నృత్యాల నడుమ శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక హనుమాన్ ఆలయంలో అక్షింతలను భద్రపరిచారు. వేద పండితుడు భగవాన్ జోషి, ఎంపీటీసీ కట్ట రవి, సుదర్శన్ పటేల్, శివకుమార్, ప్రవీణ్‌కుమార్, సత్యనారాయణ, కమల్, నందు, ప్రభాకర్, కృష్ణ, శ్రీకాంత్, వరుణ్, గణేశ్ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: పట్టణంలోని ప్రియదర్శిని నగర్‌లోని శివ గుండా ఆలయం నుంచి వచ్చిన రాము లోని స్వర్ణ అక్షింతలు, అయోధ్య ఆలయ చిత్రపటం, కరపత్రాలను శుక్రవారం ఊరేగించారు. కలనగర్ నిమిషాంబా దేవి ఆలయం నుంచి కార్యసిద్ధి హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించి ఆలయంలో అక్షింతలను భద్రపరిచారు. వీటిని జనవరి 1 నుంచి 15 వరకు ఇంటింటికి వితరణ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బోసారపు గంగాధర్, ఉపాధ్యక్షుడు పరిమిత్ పట్టణ అధ్యక్షుడు ముప్పిడి రవి, మూర్తి ప్రభాకర్, సోలాపూర్ రాజేశ్వర్ నిమిషాంబా దేవి ఆలయ కమిటీ అధ్యక్షుడు నాంపల్లి నర్సయ్య, కార్యసిద్ధి హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు సురేశ్, విద్యాసాగర్, లలిత, కరుణ, అనిత, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్‌లో హారతి ఇస్తున్న నాయకులు

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

- నిరంతరం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ
- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



ఎమ్మెల్యేకు పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

ఖానాపూర్: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. శుక్రవారం మండలంలోని బీర్నంది గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రజలకు ఆరు గ్యారంటీలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దని.. నిరంతరం ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గం మూడు జిల్లాలకు అనుసంధానమై ఉందన్నారు. ఖానాపూర్, కడెం మండలాల్లో సదర్మాట్, కడెం, సదర్మాట్ కెనాల్ పరిధిలోని రైతుల సమస్యలు, జన్నారం ప్రాంతంలో టైగర్ జోన్, ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో సమస్యల వేర్వేరుగా ఉన్నాయని వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో ఉంటూనే వారంలో మూడు ప్రాంతాల్లో రెండు రోజుల చొప్పున ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాగి సువర్ణ, లక్ష్మణ్‌రావు, వాలేసింగ్, మల్లికార్జున్, పరిమళ్ బౌమిక్, బాలె మల్లేశ్, దయానంద్, రాంచందర్, శ్రీకాంత్‌రెడ్డి, బలరాం, రాజన్న, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

తీవ్ర జ్వరంతో గ్రామసభకు ఎమ్మెల్యే

రెండు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు బీర్నందిలో ప్రజాపాలన సభకు హాజరయ్యారు. గ్రామసభ పూర్తవగానే అనంతరం వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా 106/80 బీపీ నమోదైనట్లు వైద్యాధికారి శిబ, ఏఎన్ఎం కమల, ఎమ్ఎల్‌హెచ్‌పీ సరస్వతి తెలిపారు. విశ్రాంతి తీసుకోవాలని ఎమ్మెల్యేకు వైద్యసిబ్బంది సూచించారు. లక్ష్మణ్‌రావు, దయానంద్, కర్నాల గంగనర్సయ్య, లక్ష్మీపతి గౌడ్, గంగాధర్, రాంచందర్, బలరాం, రాజన్న, శ్రీకాంత్ రెడ్డి, మల్లేశ్, తదితరులు ఉన్నారు.

వాగ్దేవిలో ఫుడ్ ఫెస్టివల్

తానూరు: మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వంటలను తయారు చేసి ఫెస్టివల్‌కు తీసుకొచ్చారు. దీనికి హాజరైన ఎస్సై సందీప్ మాట్లాడుతూ చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలు చేపడితే విద్యార్థులకు అన్ని విషయాలపై అవగాహన వస్తొందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరవింద్‌రెడ్డి, ఏఎస్ఐ, ఉపాధ్యాయులు, విద్యార్థుల పోషకులు తదితరులు పాల్గొన్నారు.

విరాళం

కుంటాల: సోన్ మండలం కస్లాల్ శ్రీ దర్శన్న ఆలయ అభివృద్ధికి కుంటాలకు చెందిన ఆర్ఎంపీ బోనగిరి రవికుమార్ శుక్రవారం రూ. 11వేలు గురుస్వామి నర్సారెడ్డికి విరాళంగా అందించారు. గురుస్వాములు జక్కని గణేందర్ తదితరులు ఉన్నారు.